అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్


పురపాలక సంఘం పరిధిలోని ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ/వేములవాడ రూరల్/చందుర్తి, డిసెంబర్ 28: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకే ప్రజాపాలన కార్యక్రమాకి శ్రీకారం చుట్టామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సూచించారు. వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని 3, 4 వార్డుల్లో, వేములవాడ మండలం కొడుముంజలో, చందుర్తి మండలంలోని నర్సింగాపూర్‌లో ప్రజా పాలన కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి ఆరు గ్యారెంటీల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. 100 రోజుల్లో అర్హులకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్నారు. వేములవాడ పురపాలక సంఘం పరిధిలో నాలుగు వార్డులు కార్యాలయంతో కలిపి మొత్తం1,247 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, ఆర్డీవో మధుసూధన్, ఇన్‌చార్జి కమిషనర్, తహసీల్దార్ మహేశ్, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, మేనేజర్ సంపత్‌రెడ్డి, అధికారులు ఉన్నారు. కొడుముంజలో ఎంపీపీ బూర వజ్రమ్మ, జడ్పీటీసీ రవి, ఎంపీ పీ వజ్రమ్మ, వైస్ ఎంపీపీ ఆర్‌సీ రావు, డీపీఆర్వో రవీందర్, ప్రత్యేకాధికారి మహేశ్, ఎంపీడీవో శ్రీధర్, పాల్గొన్నారు. చొప్పదండి మండలం నర్సింగాపూర్‌లో జడ్పీటీసీ నాగం కుమార్, ఎంపీపీ బైరగోని లావణ్య, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎంపీవో ప్రదీప్, సర్పంచ్ గంగాధర్, ఉప సర్పంచ్, నాయకులు రామస్వామి ఉన్నారు.

నేరుగా దరఖాస్తు చేసుకోవాలి

- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోయినపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

బోయినపల్లి, డిసెంబర్ 28: దళారులు, పైరవీకారులకు చోటులేదని, అర్హులు నేరుగా దరఖాస్తు చేసుకోవాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. గురువారం బోయినపల్లి, బూర్గుపల్లి, కోరెం గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. పార్టీలకతీతంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. బోయినపల్లి, కోరెం గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేయగా, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం బోయినపల్లిలో ఆర్టీసీ బస్సును ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, జడ్పీ సీఈవో గౌతమ్‌రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీవో నల్ల రాజేందర్‌రెడ్డి, ఎంపీవో గంగాతిలక్, ఏపీవో సబిత, సర్పంచులు లతశ్రీ, లచ్చయ్య, రాజ్యలక్ష్మి, ఎంపీటీసీ బుచ్చమ్మ, మాజీ జడ్పీటీసీ లక్ష్మిపతి గౌడ్, కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు రవి, నాయకులు రమణారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి ఉన్నారు. అలాగే, బోయినపల్లి జడ్పీ పాఠశాలలో చెన్నాడి మార్తాండరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడలను ప్రారంభించారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకుడు జోగినపల్లి ప్రేమ్‌సాగర్‌రావు, ఎంపీపీ వేణుగోపాల్, ట్రస్టు చైర్మన్ చెన్నాడి రాజ్యలక్ష్మి, సర్పంచ్ గుంటి లతశ్రీ, ఎంపీటీసీ బుచ్చమ్మ, మాజీ ఎంపీపీ భాగ్యలత, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు, మాజీ జడ్పీటీసీ లక్ష్మీపతిలున్నారు.

ఇల్లంతకుంట : ముస్కానిపేట గ్రామంలో దరఖాస్తు ఫారం తీసుకుంటున్న మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ

ఇల్లంతకుంట, డిసెంబర్ 28 : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం గ్రామంలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. బాధితుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండలానికి మొదటి సారి రాగా కేశన్నపల్లిలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ముస్కానిపేటలోని లక్ష్మీనర్సింహా స్వామి ఆలయంలో పూజలు చేశారు. గ్రామంలోని సీసీతో నిర్మించిన మురుగు కాలువను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ పథకం అందించడమే లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్య స్థాపన ద్వారా ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటామన్నారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో అధికారులతో సమావేశం చేర్పాటు చేశారు. ఆరు గ్యారంటీలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి, సర్పంచులు ఎలుక లక్ష్మి, కూనబోయిన భాగ్యలక్ష్మి, పోతరాజు ఎల్లవ్వ, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

యువత ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలి

- ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ రూరల్, డిసెంబర్ 28 : యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అది శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం వేములవాడ మండలం అగ్రహారం డిగ్రీ కళాశాలలో జిల్లా ఉపాధి కల్పన శాఖ, అగ్రహారం డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన మినీ జామ్‌మేళా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డిగ్రీలు సంపాదించుకోవడమే కాకుండా అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీ జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి ఉద్యోగాలను భర్తీ చేస్తుందన్నారు. మినీ జాబ్ మేళాలో అపోలో గ్రూప్, జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్, మాక్స్, ఫిన్‌కేర్, రానే బ్రేక్‌లైనింగ్ లిమిటెడ్, శుభగృహ, వరుణ్ మోటర్స్ ప్రైవేట్ కంపెనీలు పాల్గొన్నాయి. ఇక్కడ జిల్లా ఉపాధి కల్పనాధికారి నీల రాఘవేందర్, ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ తిరుకోవెల శ్రీనివాస్, కీర్తి రాజేశ్, వెంకటేశ్వర్లు, మధు రాజేశ్, కంపెనీ హెచ్‌ఆర్‌లు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ధ్యేయం

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 28 : పేదల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ఎక్కడ సమస్యలు ఉన్నా నేరుగా మా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇక్కడ పట్టణాధ్యక్షుడు ప్రకాశ్, సత్యనారాయణ గౌడ్, సంగీతం శ్రీనివాస్, బాలరాజు, ప్రసాద్, లక్ష్మీనారాయణ, వనిత, శ్రీదేవి, స్వరూప, పావని పాల్గొన్నారు.

3వ వార్డు లక్ష్మీపురం ప్రజా పాలన ప్రభుత్వ కార్యక్రమంలో వేదికపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి కూర్చున్న కాంగ్రెస్ నాయకులు (వృత్తంలోని వ్యక్తులు)

అనధికార వ్యక్తులకు అందలం

- ప్రభుత్వ కార్యక్రమ వేదికపై కాంగ్రెస్ నాయకులు
- ప్రశ్నించి నిలదీసిన వేములవాడ మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి

వేములవాడ,డిసెంబర్ 28 : ప్రభుత్వ ప్రజా పాలన కార్యక్రమంలో అనధికార వ్యక్తులకు అధికారులు అందలం ఎక్కించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు లక్ష్మీపురంలో గురువారం ప్రజాపాలన సభకు కాంగ్రెస్ నాయకులు ఏకంగా వేదికపై కూర్చున్నారు. దీంతో స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ ఆగ్రహం వ్యక్తం చేసి అధికారులను నిలదీశారు. సభ ప్రారంభోత్సవాన్ని మున్సిపల్ ఒప్పంద ఉద్యోగితో ప్రారంభించగా ప్రొటోకాల్ ప్రకారం ఉన్న వారిని ఆయన వేదికపైకి పిలిచారు. కాంగ్రెస్ నాయకులు జోక్యం చేసుకుని మరికొందరు పేర్లు సూచించడంతో వారిని కూడా వేదికపైకి మైకులో పిలిచారు. అయితే, అక్కడకు చేరుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ అభ్యంతరం వ్యక్తం చేసి ఆందోళన చేయడంతో సభా వేదికలో కాస్తా ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ నాయకులు కూడా వేదిక దిగి చైర్‌పర్సన్ భర్త, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజుతో వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వ వేదికపై నాయకులను కూర్చోబెట్టడం సరికాదని ఆర్డీవో మధుసూదన్‌పై కూడా కౌన్సిలర్ విజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో నాయకులు ఏకంగా వేదికలపై కూర్చోవడం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

మండలాభివృద్ధికి కృషి చేయాలి

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

ఇల్లంతకుంట, డిసెంబర్ 28 : మండలాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాగు నీటి సమీక్షా వినిపించిన అనంతరం సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజలకు తాగు నీటి సమస్య రాకుండా చూడాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందని, అర్హులకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఊట్కూరి వెంకటరమణారెడ్డి , పంచాయతీ రాజ్ డీఈ సుదర్శన్ రెడ్డి, తహసీల్దార్ జావేద్ అక్బర్, ఎంపీడీవో మీర్జా, సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్ గౌడ్, అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

తెలంగాణ చౌక్, డిసెంబర్ 28: డిసెంబర్ 31న సిరిసిల్ల పట్టణంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని, నిబంధనలు అతిక్రమిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని టౌన్ సీఐ ఉపేందర్ హెచ్చరించారు. గురువారం పట్టణంలోని టౌన్ పోలీస్ స్టేషన్‌లో స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడారు. ఇందులో భాగంగా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామన్నారు. డీజేలకు అనుమతి లేదని, మైనర్ల బైక్ నడుపుతూ పట్టుబడితే కేసులు నమోదు చేస్తామన్నారు. బహిరంగ ప్రదేశాలు, ప్రభుత్వ స్థలాల్లో మద్యం తాగితే చట్టపరమైన చర్యలు తీసుకుంటమన్నారు.

విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

కోనరావుపేట, డిసెంబర్ 28: గ్రామాలలోని లోవోల్టేజి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు సెస్ వైస్‌చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు. మామిడిపల్లి గ్రామంలో 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను నూతనంగా ఏర్పాటు చేసి ప్రారంభించి మాట్లాడారు. విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యమని పేర్కొన్నారు. ఇక్కడ సర్పంచ్ కొక్కుల భారత, ఉపసర్పంచ్ ఎల్లాల రాంరెడ్డి, సెస్ ఏఈ దివ్య, వార్డు సభ్యులు తక్కళ్ల ఎల్లారెడ్డి, లైన్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, హెల్పర్ చందు, రైతులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట : రాజన్నపేటలో అధికారులకు సూచనలు ఇస్తున్న అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్

సిరిసిల్ల రూరల్: అంకుసాపూర్‌లో ప్రజా పాలనను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ గౌతమి

ప్రారంభమైన 'ప్రజాపాలన'

- కొలనూరులో దరఖాస్తులు స్వీకరించిన జడ్పీ చైర్‌పర్సన్ అరుణ
- పర్యవేక్షించిన అధికారులు

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 28 (నమస్తే తెలంగాణ) : ప్రజాపాలన కార్యక్రమం గురువారం జిల్లా అంతటా ప్రారంభమయ్యింది. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు పాల్గొనగా, అధికారులు పర్యవేక్షించారు. వేములవాడ పట్టణంలోని మూడో వార్డులో ఎమ్మెల్యే ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. చందుర్తి, వేములవాడ రూరల్ మండలం కొడుముంజ గ్రామాల్లో పాల్గొన్నారు. తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్‌లో అదనపు కలెక్టర్ గౌతమి పూజారి, ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేటలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ప్రజాపాలన శిబిరాలను సందర్శించారు. బోయినపల్లి మండల కేంద్రంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇల్లంతకుంట మండలంలోని ఇల్లంతకుంట, ముస్కాన్‌పేట, కేశన్‌పల్లిలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కోనరావుపేట మండలం కొలనూరులో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, సిరిసిల్ల పట్టణంలోని మూడో వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, వేములవాడ పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్‌లో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ మానస, జడ్పీటీసీ పూర్మాణి మంజుల, గంభీరావుపేట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, రుద్రంగి మండలాల్లో జడ్పీటీసీలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 28 : అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం పనిచేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. జిల్లా కేంద్రంలోని 3వ వార్డులో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి, మాట్లాడారు. ఇక్కడ పట్టణ సీఐ ఉపేందర్, మున్సిపల్ టీపీవో అన్సర్, తదితరులు ఉన్నారు.

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 28: ప్రజాపాలన కార్యక్రమం తంగళ్లపల్లి మండలంలో అంకుసాపూర్, అంకిరెడ్డిపల్లెలో ప్రారంభమైంది. సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ పడిగెల మానస, వైస్ ఎంపీపీ అంజయ్య, సింగిల్ విండో చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. జడ్పీటీసీ పుర్మాణి మంజుల, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రవీణ్, మాజీ ఎంఎంసీ చైర్మన్ లింగం రాణి, కాంగ్రెస్ నేతలతో కలిసి వచ్చి పాల్గొన్నారు. మధ్యాహ్నం బద్దెనపల్లి, జడ్పీటీసీ మంజుల, ఎంపీడీవో లచ్చాలు పాల్గొని ప్రారంభించారు. బాలమల్లుపల్లె, బద్దెనపల్లిలో దరఖాస్తులు స్వీకరించారు. రేషన్ కార్డుల కోసం తెల్లకాగితంమీద రాసి ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించారు.

కోనరావుపేట, డిసెంబర్ 28: ప్రజాపాలనలో ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. మండలంలోని కొలనూర్‌లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం

కోనరావుపేట : కొలనూర్ గ్రామంలో దరఖాస్తులను పరిశీలిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

అధికారులు ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల వద్ద స్వీకరిస్తున్న దరఖాస్తులను పరిశీలించారు. అలాగే మండలంలో కొలనూర్ గొల్లపల్లి, గోవిందరావుపేట తండా, బావుసాయిపేట గ్రామాల్లో ప్రజాపాలన నిర్వహించగా దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా 3,606 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, డీటీవో కొండల్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్‌ప్రకాశ్‌రావు, ఎంపీడీవో రామకృష్ణ, వైద్యాధికారి వేణుమాధవ్, ఏవో వెంకట్రావమ్మ, ఎస్ఐ ఆంజనేయులు, డీటీ సత్యనారాయణ, సర్పంచులు తుమ్మల యమున, గంగాధర్, వసంత, రజిత, అధికారులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 28: సంక్షేమ పథకాలను ప్రజా సంక్షేమం దృష్ట్యా కొనసాగించాలని ఎంపీపీ పిల్లి రేణుక, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు అన్నారు. అక్కపల్లి, రాజన్నపేటలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇక్కడ తహసీల్దార్ రామచంద్రం, ఎంపీడీవో చిరంజీవి, ఏవో భూంరెడ్డి, సర్పంచులు శంకర్, మధుకర్, అధికారులు పాల్గొన్నారు. అలాగే, ప్రజా పాలనలో భాగంగా మధ్యాహ్నం బుగ్గ రాజేశ్వర తండా, కిష్టునాయక్ తండాలో ఆరు గ్యారంటీల కోసం ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకున్నారు. రాజన్నపేటలో 364, అక్కపల్లిలో 170, కిష్టునాయక్‌తండాలో 139, బుగ్గరాజేశ్వరతండాలో 35 మంది నుంచి దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇక్కడ డిప్యూటీ సీఈవో మచ్చ గీత, ఆర్డీవో ఆనంద్‌కుమార్ సర్పంచ్ భూక్యా ప్రభునాయక్, అజ్మీరా రజిత ఉన్నారు.

గంభీరావుపేట, డిసెంబర్ 28: మండలంలోని సముద్రలింగాపూర్, గజసింగవరం, మల్లుపల్లి, రాజేశ్వర్‌రావు నగర్ గ్రామాల్లో ఆరు గ్యారంటీ పథకాలపై దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఎంపీపీ వంగ కరుణ, జడ్పీటీసీ విజయ, ప్రత్యేకాధికారి బుద్ధనాయుడితో కలిసి ప్రారంభించారు. ఇక్కడ ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ భూపతి, సర్పంచులు మోతె రాజిరెడ్డి, సుతారి బాలరాజు, పిట్ల పావని, గడ్డి ఎల్లవ్వ, కార్యదర్శులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.

రుద్రంగి, డిసెంబర్ 28: ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో శంకర్ అన్నారు. రుద్రంగి మండలం బడితండా, అడ్డాబోర్ తండా, చింతమణి తండా గ్రామాల్లో ఆరు గ్యారంటీలకు గ్రామస్తుల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ఇక్కడ వైస్ ఎంపీపీ భూమయ్య, సర్పంచులు మోహన్, మాలీబాయి, మంగిలాల్, స్పెషల్ ఆఫీసర్ మోహన్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీలత, ఎస్ఐ రాజేశ్, ఎంపీవో సుధాకర్, నాయకులు రాందాస్, గజన్‌లాల్ తదితరులు ఉన్నారు.

చందుర్తి, డిసెంబర్ 28: మండలంలోని మూడపల్లి, అనంతపల్లి, ఆసిరెడ్డి పల్లె గ్రామాల్లో దరఖాస్తులను స్వీకరించారు. మహాలక్ష్మి పథకానికి ఎక్కువగా సుమారు 746 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. ఇక్కడ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రవీందర్, ఎంపీవో ప్రదీప్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ రమాదేవి, హఫీజ్, సర్పంచులు అంజిబాబు, దేవేంద్ర వెంకటేశం, సుమశ్రీ శ్రీహరిరెడ్డి కార్యదర్శులు ఉన్నారు.

ముస్తాబాద్, డిసెంబర్ 28: మండలంలోని ఆవునూర్, తుర్కపల్లి, బంధనకల్, వెంకట్రావుపల్లెల్లో అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. దీనికి ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పద్మ, బద్దికళ్యాని, వెంకటేశ్వరి, లక్షణ్, జడ్పీటీసీ నర్సయ్య,సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్, ఆర్డీవో ఆనంద్ కుమార్, ఎంపీడీవో రమాదేవి, నాయకులు దుర్గాప్రసాద్, బద్దిబాణు, ఉపసర్పంచ్, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

వీర్నపల్లి, డిసెంబర్ 28 : మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన స్టాళ్ల వద్ద అధికారులు దరఖాస్తులను స్వీకరించారు. బాబాయిచెరువుతండాలో 82, బావుసింగ్‌నాయక్‌తండాలో 152, బంజేరులో 29, అడవి పదిరలో దరఖాస్తులు వ చ్చినట్లు అధికారులు తెలిపారు. అడవిపదిరలో ఎంపీపీ మా లోత్ భూలా, జడ్పీటీసీ గుగులోత్ కళావతి హాజరయ్యారు. కార్యక్రమాల్లో ఆర్బీఎస్ మండల కన్వీనర్ సాగర్, ఏఎంసీ చైర్మన్ రాజిరెడ్డి సర్పంచులు లక్ష్మి, సుజాత, కళ, దినకర్, ఎంపీటీసీ అరుణ్‌కుమార్, నాయబ్ తసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఆర్ఐ ప్రవీణ్, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్, బంజార సంఘం జిల్లా అధ్యక్షుడు సురేశ్‌నాయక్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 28: ప్రజాపాలనలో అర్జీలు స్వీకరించేటప్పుడు ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడాలని అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్ అధికారులకు సూచించారు. రాజన్నపేటలో ప్రజాపాలన కార్యక్రమంలో అర్జీలు తీసుకుంటున్న విధానాన్ని పరిశీలించారు. ఇక్కడ ఎంపీడీవో చిరంజీవి, ఏవో భూంరెడ్డి, సర్పంచ్ ముక్క శంకర్ ఉన్నారు.

ఎనిమిది చోట్ల పరిశీలించిన అదనపు కలెక్టర్ గౌతమి

కలెక్టరేట్/చందుర్తి/వేములవాడ రూరల్, డిసెంబర్ 28 : స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు జిల్లాలో ప్రజాపాలన కార్యక్ర మం సజావుగా జరిగేలా చూస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎనిమిది ప్రజాపాలన సదస్సులను అదనపు కలెక్టర్ పూజారి గౌతమి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ముస్తాబాద్ మండలం బందనకల్, తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్, సిరిసిల్ల పట్టణం లోని 4వ వార్డులో మార్నింగ్ సెషన్‌లో పర్యటించి ప్రజాపాలన కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. మధ్యాహ్నం సెషన్‌లో వేములవాడ గ్రామీణ మండలం బొల్లారం, చందుర్తి మండలం అనంతపల్లి, ఆశిరెడ్డిపల్లి, వేములవాడ మండలం చింతలఠాణా ఆర్అండ్ఆర్ కాలనీ, వేములవాడ పట్టణంలోని నాలుగు వార్డుల్లో ప్రజాపాలన సదస్సులను పరిశీలించారు. దరఖాస్తు చేసుకునేందు కు వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

సిరిసిల్ల రూరల్ : అంకిరెడ్డిపల్లెలో ప్రజా పాలనలో పాల్గొన్న సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఎంపీపీ మానస, సింగిల్ విండో చైర్మన్ బండ దేవదాస్, నేతలు

సిరిసిల్ల టౌన్: ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ



వీర్నపల్లి : అడవిపదిరలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ భూలా, అధికారులు

పొలంలోకి దూసుకెళ్లిన బైక్

- బురదలో మునిగి యువకుడి మృతి

కోనరావుపేట, డిసెంబర్ 28: ద్విచక్ర వాహనం అదుపుతప్పి పొలంలోకి దూసుకెళ్లగా బురదలో కూరుకొనిపోయి దుర్మరణం చెందాడు. ఈ ఘటన కోనరావుపేట మండలంలోని కొండాపూర్ గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన పిట్టల లక్ష్మీరాజం, అమృతవ్వ దంపతులకు ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. పెద్ద కుమారుడైన పిట్టల రమేశ్ (34) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. నిమ్మపల్లికి పని మీద వెళ్లి తిరిగి ఇంటికి తన ద్విచక్ర వాహనంపై ప్రధాన రోడ్డుపై వస్తున్నాడు. కొండాపూర్ పరిధిలోని హనుమాన్ తండా వద్ద బైక్ అదుపుతప్పి పొలంలోకి దూసుకెళ్లింది. ఈ క్రమంలో బురదలో కూరుకుపోయి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. ఎస్ఐ ఆంజనేయులు చేరుకుని వివరాలు సేకరించారు. రమేశ్‌కు భార్య రేణ, కుమారుడు చెర్రీ (5), కూతురు శరణ్య(3) ఉన్నారు. రమేశ్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రేపు జాతీయ లోక్ అదాలత్

గాంధీ చౌక్, డిసెంబర్ 28: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఉన్న న్యాయస్థానాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత పేర్కొన్నారు. జిల్లా కోర్టు హాల్‌లో గురువారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జాతీయ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల పిలుపు మేరకు ఈ జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. కక్షిదారులు, న్యాయవాదులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఎక్కువ కేసుల పరిష్కారానికి తోడ్పడాలన్నారు.

ఆర్థిక సాయం అందజేత

సిరిసిల్ల రూరల్, డిసెంబర్ 28: తంగళ్లపల్లి మండలం మల్లాపూర్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాసరాజయ్య కుటుంబాన్ని మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ నేత కోడి అంతయ్య పరామర్శించారు. రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఇక్కడ ఎంపీటీసీ ఆంజనేయులుగౌడ్, వెన్నమనేని రమణారావు, భూపతిరావు, సుధకార్‌రావు, బాలయ్య, దేవయ్య, మొండ య్య ఉన్నారు.

వైన్‌షాపులో చోరీ

ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 28: మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహా వైన్స్‌లో గురువారం రాత్రి చోరీ జరిగింది. బాధిత వైన్‌షాపు యజమానులు అందించిన వివరాల ప్రకారం బుధవారం రాత్రి పూట ఎప్పటిలాగే తాళాలు వేసి వెళ్లగా గురువారం రాత్రి 2గంటలకు గుర్తు తెలియని వ్యక్తి షట్టర్ ధ్వంసం చేసి రూ.లక్ష వరకు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సీసీ కెమెరాల్లో చోరీ ఘటనను పరిశీలించారు.

'పునర్వసు' సందర్భంగా ప్రత్యేక పూజలు

వేములవాడ టౌన్, డిసెంబర్ 28: పునర్వసు నక్షత్రం సందర్భంగా వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో గురువారం ఉదయం ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ప్రాతఃకాల పూజ అనంతరం శ్రీసీతారామచంద్రస్వామి వారికి పంచోపనిషత్తులద్వారా అభిషేకపూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులున్నారు.

ఐదో తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గంభీరావుపేట, డిసెంబర్ 28: నర్మాల సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో 2024-25 విద్యా సంవత్సరానికి వీటీజీ సెట్ 5వ తరగతి ప్రవేశాలకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 6వ తేదీ వరకు అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

శాభాష్‌పల్లి వంతెనపై ఢీకొన్న లారీలు

బోయినపల్లి, డిసెంబర్ 28: బోయినపల్లి మండలం శాభాష్‌పల్లి హైలెవల్ వంతెనపై గురువారం తెల్లవారుజామున పొగ మంచు కమ్ముకోవడంతో రెండు లారీలు ఢీకొన్నా యి. ఉదయం పూట పొగమంచు ఉండగా కరీంనగర్ వైపు వెళ్తున్న రెండు లారీ లు డ్రైవర్లు మెల్లగా నడుపుతుండగా ఒక లారీకి మరో లారీ వెనుక వైపు నుంచి ఢీకొన్నాయి. లారీ ముందు భాగం నుజ్జునుజ్జు కాగా ఎవరికి గాయాలు కాలేదు.

రాజన్న కోడెల అప్పగింత

వేములవాడ టౌన్, డిసెంబర్ 28 : వేములవాడ రాజన్న ఆలయానికి సంబంధించిన గోశాల నుంచి శనివారం 20 కోడెలను గోసంరక్షశాల నిర్వాహకులకు అందజేశారు. వేములవాడ రాజన్న స్వామివారి గోశాలకు 20 కోడెలను అందజేసినట్లు అధికారులు తెలిపారు. ఆలయ సీనియర్ అసిస్టెంట్ శ్యాం, రికార్డ్ అసిస్టెంట్ శంకర్ ఉన్నారు.